5

# బయెషా

# అల్పులలో అధికుడుగా రూపొందుట

*మూల వాక్యము: 1 రాజులు 15:33; 16:7*

జీవన యాత్ర యొక్క కేంద్ర స్థానము జీవితపు ఒక దిశనుండి మరొక దిశకు తగిన నిర్ణయాలు చేయడమైయుంటుంది. జీవితమనేది, తీర్మానాల దీర్ఘ పరంపర (వరుస)యై ఉన్నట్టు మనం చెప్పవచ్చు. ఈ యిష్టాయిష్టాల కోర్కెలు పెద్ద, చిన్న నిర్ణయాలని, పెద్ద, చిన్నవాటిని ఎంచుకొనుటలని విభాగించవచ్చు.

పెద్ద నిర్ణయాలు ముందుగా చేయబడతాయి, చిన్నవాటిని చేయడంలో అవి ఏలుబడి చేస్తాయి. ఈ విధానాన్ని కొందరు వెనుకది ముందుకు ముందుది వెనుకకు చేయవచ్చు, చిన్న నిర్ణయాలు పెద్ద తీర్మానాలు చేసికొనేలా ఆధారపడవచ్చు. జీవితపు కోర్కెలు (కోరి చేసేవి) వేరేవిధంగా పనిచేస్తాయి. ఉదాహరణకు, దినచర్యగా తినే సంగతిని గూర్చి ఆలోచించు, అది అల్పమైన తీర్మానం. దేవుని చిత్తానికి అనుకూలంగా ఒక వ్యక్తి జీవింప తీర్మానించుకున్నప్పుడు – అది పెద్ద తీర్మానం – తినడమనే అలవాట్లను దేవుని చిత్తం నడిపించేలా అతని చిన్న తీర్మానాలు జరుగుతాయి. ఏదియెలాగున్నా, తాను కోరుకున్న విధానంగా తన సొంత యిచ్ఛలను, భోగాలను తీర్చుకోవాలని ఒక వ్యక్తి తినగోరితే, అతడు తన కడుపునే దేవునిగా చేసికొన్నట్టే. అల్ప తీర్మానాలను ప్రధాన తీర్మానాలుగా అతడు కానిచ్చాడు. అతని అత్యధికమైన కోర్కెలు చిన్నవాటిచే పాలింపబడేలా చేసికొన్నాడు. మన నిర్ణయాలను పాలించేవాటిలో ఏదైనా ప్రమాదం జరిగినట్టయితే – మన అల్పమైన వాటిలో మనమధికులమైతే – జీవితంలో యిక్కట్లుంటాయి, దేవునితో బాధలుంటాయి.

జీవనానికి వేరుశెనగకాయలు అమ్ముకునేవాన్ని గూర్చి నేను చదివాను. మహా నగరంలోని ఒక వీధి మూలన చిన్న యిసుక గుట్ట అతనికి ఉంది. అనుదినము ఉదయం పెందలకడనుండి సాయంకాలం చాలా ప్రొద్దుపోయేవరకు మార్గాన పోయేవారికి అతడు వేరుశెనగ కాయలు అమ్ముతూ ఉండేవాడు. వాస్తవమేమంటే, అతడు చేసేదానిలో మంచిగానే బ్రదుకుతున్నాడు. తన జీవితపు అంతంలో వేరుశెనగల వ్యాపారంలో మంచిగా సంపాదించాడు. ఇప్పుడు ఆ మనిషిని గూర్చి ఆలోచన చేద్దాం. నాకు అతని గూర్చి ఎక్కువగా తెలియదు. నేను అతని గూర్చి చదివిన మేరకు అతని గూర్చి చెప్పబడిందంతా అంతే – అతడు తన జీవితాన్ని ఒక వీధి మూలలో వేరుశెనగకాయలు అమ్ముకొనడానికి

అప్పగించుకున్నాడు. అతడు ఎన్నడూ క్రైస్తవుడు కాగోరలేదు, ఎన్నడూ దేవుని ఆరాధించలేదు, ఎన్నడూ క్రైస్తవ కుటుంబాన్ని కట్ట కోరలేదు. నీవు ఎందుకు క్రైస్తవుడవు కాలేదు లేక దేవునికొరకు జీవించలేదు అని అతని అడిగితే, “వేరుశెనగకాయలు అమ్ముకొనడంలో ఎంతో బిజీగా ఉన్నాను” అని అన్నాడు. అతడు జీవిత ఉద్దేశాన్ని మరచినవాడైయున్నాడు. జీవితపు చిన్న నిర్ణయాలు పెద్ద నిర్ణయాలను తుడిచివేసేలా అతడు చేయనిచ్చాడు. దేవుని సేవించడం అనే పెద్ద నిర్ణయానికి పైగా అతని మనస్సులో సంపాదించాలనే చిన్న నిర్ణయం చోటుచేసికొంది.

విలువలను తారుమారు చేయడం – అల్పమైన నిర్ణయాలపై దృష్టిని నిలపడం అనేది – ఇశ్రాయేలు మూడవ రాజైన బయెషా పాలనచే ఉదహరింపబడుతుంది. ఆసా యూదా సింహాసనంపై కూర్చుండియుండగా, అతడు (బయెషా) క్రీ.పూ. 909నుండి 886వరకు ఏలుబడి చేశాడు (15:33). ఉత్తర రాజ్యంలో ఇశ్శాఖారు గోత్రంలోనుండి వచ్చినవాడు బయెషా ఒక్కడే. అతడు తిర్సాను రాజధాని నగరుగా చేసికొని ఇశ్రాయేలులో రెండవ రాజ వంశాన్ని ఆరంభించాడు. హత్య చేయడం ద్వారా అతడు రాజయ్యాడు. నాదాబు సైన్యంలో అతడు సైన్యాధిపతిగా ఉన్నట్టున్నాడు. అయితే బయెషా అతనికి తిరుగబడి, అతని చంపి, సింహాసనాన్ని పట్టుకున్నాడు. అతని తొలి చర్య రాజుగా యరోబాము యింటిని లయపరచడం, ఈ విధంగా అతడు అహీయా ప్రవచనాన్ని నెరవేర్చాడు:

> తాను రాజు కాగానే ఇతడు యరోబాము సంతతి వారినందరిని హతము చేసెను; ఎవనినైన యరోబామునకు సజీవునిగా ఉండనియ్యక అందరిని నశింపజేసెను. తన సేవకుడైన షిలోనీయుడైన అహీయాద్వారా యెహోవా సెలవిచ్చిన ప్రకారముగా ఇది జరిగెను (15:29).

హతముచేసిన ఈ కార్యము బహు క్రూరమైనదియు దేవునిచే తరువాత అది ఖండింప బడినదియునైయుంది (16:7). అవును, ఇలా జరుగునని ప్రవచింపబడిన మాట వాస్తవమే. దాన్ని అమలు జరపడంలో బయెషా దేవుని చేతిలో సాధనమైయున్నాడు. అయినా, అతడు చేసినదానికిని, అతడు చేసిన విధానానికిని, తన చర్యలకు వెనుకనున్న ఉద్దేశం కొరకును దేవుడు బయెషాను బాధ్యుడుగా ఎంచాడు. దైవికమైన ప్రవచనము దాని నెరవేర్పుకును చుట్టునుండే మర్మము తరచుగా ఈ ప్రవచన నెరవేర్పును గుర్తు చేస్తుంది. దుష్టులైన మనుష్యులచేత యేసు సిలువ వేయబడతాడని యెషయా ప్రవచించాడు (యెషయా 53:7–9). కాని ఆ దుష్టులైన మనుష్యులు బాధ్యులుగా ఎంచబడ్డారు (అపొస్తలుల కార్యములు 2:23).

సింహాసనం మీద బయెషా ఇరువది నాలుగు సంవత్సరాలు కూర్చుండినా, మెచ్చుకొన దగినది ఏదీ అతనియెడల చెప్పబడలేదు. రాజుగానుండ దేవుడు అతనికి అనుగ్రహించిన సంవత్సరాలు అతడు వ్యర్థం చేశాడు. అతడు హంతకుడు – మనుష్యులను మాత్రమే కాదు, అవకాశాన్ని కూడ అతడు విఘాతకం చేసినవాడయ్యాడు. ప్రభావాన్ని కనుపరచే శక్తియు ఆజ్ఞాపింపగల అధికారమును అతడు కలిగియున్నాడు. అతని మార్గాన్ని చూడ

కన్నులన్నియు అతని మీదనే ఉన్నాయి. అతడు విఫలుడైయుండినట్టు దేవుని వాక్యంలో వర్ణింపబడ్డాడు ఎందుకంటె అతని పెద్ద తీర్మానాలను తప్పుడు మార్గంలో ఉండ ఎన్నుకున్నాడు. అతని చిన్న తీర్మానాలకు దిక్సూచి లేదు, నడిపించే నక్షత్రం లేదు. స్వార్థపరమైన పిచ్చి తలంపుల మీద ఆధారపడి, సహాయము పొందని మానవ జ్ఞానంతో అతడు నడవగోరాడు. దానికి ఫలితం తప్పుగా నడిపింపబడిన జీవితమైయుంది – అది దుఃఖపడవలసిందే గాని, ఆనందించవలసింది కాదు.

పెద్ద నిర్ణయాలను చేయ తప్పిపోయినట్టు జాగ్రత్తగా బయెషాను గమనించు. తన జీవిత కేంద్రాన్ని యిది ఎలా బాధించిందో ఆలోచించు.

## దేవుని వాక్యాన్ని గూర్చి

బయెషా చేయవలసిన పెద్ద మొదటి తీర్మానం దేవుని చిత్తానికి సంబంధించినది. తన జీవితంలోని ముందు కాలాల్లో అతని చర్యలు, తలంపులు దేవుని ప్రవక్తలచే ప్రశ్నింపబడినప్పుడు, ఏ హెచ్చరికయైనా గద్దింపైనా బయెషాచే లక్ష్యపెట్టబడలేదు. అతడు విన్నాడు కాని అనుసరించలేదు; అతడు గమనించాడు గాని లోబడలేదు.

సమయాన్ని గూర్చి ప్రత్యేకంగా ప్రస్తావించబడింది, అది అతని జీవిత అంతమందు కావచ్చు. హనానీ కుమారుడైన యెహూ అనే ప్రవక్త అతని గద్దించాడు (16:1–7). యరోబాము యింటిని నశింపజేసినట్టు బయెషా కుటుంబం కూడ నశింపజేయబడు తుందని నిర్భయంగా అతడు ప్రవచించాడు (16:3, 4). బయెషా సంతతివారిని అతని కుటుంబికులను దేవుడు సమూల ధ్వంసము చేసి, నెబాతు కుమారుడైన యరోబాము సంతతికి చేసినట్టు చేస్తానని ఆయన సెలవిచ్చాడు. వారి శవాలు పాతిపెట్టబడవని చెప్పబడింది:

> పట్టణమందు చనిపోవు బయెషా సంబంధికులను కుక్కలు తినును; బీడు భూములలో చనిపోవువాని సంబంధికులను ఆకాశపక్షులు తినును అనెను (16:4).

దేవుని మాటలను బయెషా తిరస్కారముతో త్రోసివేశాడు. అతని రాజ వంశము కొనసాగించబడదు. ఈ ప్రవచనానికి అనుకూలంగా బయెషా స్పందించినట్టు లేఖనంలో ఎక్కడను కన్పించదు. అతడు వెనుకకు తిరిగి, దానిపట్ల తన హృదయాన్ని కఠినపరచు కున్నాడు. తాను విన్న ఇతర ప్రవచన సందేశాలపట్ల అతడు చేసినట్టే దీని విషయంలోను జరిగించాడు.

తన పరిపాలన ఆరంభంనుండి ముగిసేవరకు బయెషా దేవుని వాక్యాన్ని అనుసరించి ఉండినట్టయితే ఏమి జరిగియుండేది? దేవుడు అతని ఘనపరచియుండేవాడే. పాత నిబంధన గొప్ప వ్యక్తుల్లో ఒకనిగా మనం అతని గుర్తించియుండేవారమే. దేవుని వాక్యాన్ని వెంటాడాలనే ప్రధానమైన తీర్మానం కలిగియుండడంవలన, ఆ తీర్మానంచే అతని తీర్మానాల్లో తక్కినవన్నీ పవిత్రపరచబడి పరిశుద్ధపరచబడేవే. అతని జీవితము యెహోవాను

ఆరాధించడానికి ఆయన చిత్తాన్ని ప్రకటించడం, దానికి విధేయత చూపడం అనేవాటికి సమర్పింపబడేదే.

దాని అర్థమేమైయున్నా, అది ఎక్కడికి నడిపించినా, దేవుని వాక్యానికి లోబడాలనే తీర్మానము జీవిత పునాదియై ఉండాలి. అలా చేసికొన్నవానికి, తన చుట్టునున్న లోకానికి ఆ తీర్మానం ప్రయోజనకరమై ఉండడం మాత్రమే గాక, దేవునికొరకు జీవించడం అనేది ఉత్సాహభరితమైనదై ఉంటుంది! వారు దేవుని చిత్తానికి లోబడుతుండగా, ప్రవక్తల జీవితాలు ఎంతో సాహసంతో కూడినవై (నింపబడినవై) ఉన్నాయి. జీవితాలు మేలుకొరకు మార్చబడినట్టు వారు చూచారు, దేశం యావత్తును దేవునికి సమీపంగా వారు తెచ్చారు. మన దినాల్లోని ప్రపంచం మీద దాని ప్రభావం నిలిచియుండేలా వారు ఒక (లెగసీని) మాదిరిని విడిచి వెళ్లారు. మరోవైపు ఈ తీర్మానాన్ని నిర్లక్ష్యపెట్టి, పాపపు పురిలో "అవిధేయతా వీధియందు" కేవలం బుద్ధిహీనులతో, మానవ యోచన తన సహవాసిగా ఒక మనిషిని పంపుతుంది. అతని జీవితము కష్టాలతో నింపబడుతుంది. దేవుని చిత్తానికి విధేయత మాత్రమే దీని తొలిగించగలదు. ఈ తీర్మానం యొక్క ప్రాధాన్యతను బయెషా ఎన్నడూ చూచినట్టు లేదు సరిగదా, అతడు ఆ తీర్మానం చేయడానికి నిరాకరించాడు.

## దేవుని మార్గానికి సంబంధించి

బయెషా చేయవలసిన రెండవ పెద్ద తీర్మానము యరోబాము మత విధానానికి సంబంధించిందై ఉండింది. అతడు దాన్ని అలాగే నిలువనియ్యాలా? లేక అతడు దాన్ని తొలగించాలా? యరోబాము మార్గంలో అతడు కొనసాగవలెనా, లేక అతడు తిరిగి దైవ మార్గానికి రావాలా? ఈ తీర్మానం పెద్ద తీర్మానమైయుంటుంది. అతని మనస్సు హృదయము దేవునికి సమర్పింపబడియుండవలసి ఉంది. తప్పును దిద్ది దేవుని యొద్దకు తిరిగి దేశాన్ని నడిపింపవలెనంటే, ఒక అసాధారణమైన మనుష్యుడు అవసరమై యుంటాడు. బయెషా అలాటి మనిషియై ఉంటాడా? అలా చేయవలసిన అవసరతను నాదాబు చూడలేదు. బయెషా చేసేవాడా?

బయెషా తీర్మానాన్ని చదువుతుంటే గుండె బద్ధలౌతుంది. దేవదూతలు విలపించారు, దయ్యాలు ఆనందంతో నాట్యం చేశాయి. ఎందుకంటె దైవ నియమాన్ని అనుసరించడానికి బదులుగా యరోబాము మార్గాల్లో నడిచి మానవుని మతంతో తాను కొనసాగాలని తీర్మానం చేసికొన్నాడు.

> ఇతడు యెహోవా దృష్టికి కీడుచేసి యరోబాము దేనిచేత ఇశ్రాయేలువారు పాపము చేయుటకు కారకుడాయెనో దానినంతటిని అనుసరించి ప్రవర్తించెను (15:34).

ప్రజలందరును బయెషా నిర్ణయాన్నే చేసికొని కోరాలి. తమ మార్గాన్ని ఏర్పరచుకోగల స్వాతంత్ర్యం ఉంది. కొందరు దానినెన్నడు చూడరు. కొందరు తాత్కాలికంగా దాన్ని చూచినా, యితర అక్కరలకొరకు చూచుకొంటూ దాటిపోతారు. కొందరు ఏరుకోగల స్వాతంత్ర్యాన్ని చూస్తారు, తీర్మానం చేసికొంటారు, వారి జీవితాల్లో మిగిలినవాటికి అదే రంగు కొట్టి దానిచుట్టే త్రిప్పుతారు.

గర్జించు సింహంవలె తిరుగులాడునప్పటికంటె వెలుగు దూత వేషం ధరించు కున్నప్పుడే అపవాది ఎక్కువ సాధించగలడు. గర్జించు సింహాన్ని గుర్తించి మనం వాని యొద్దనుండి పారిపోగలం. ఏదియెలాగున్నా, "వాని సందేశం రైటైయుండాలి" అని ఆ వెలుగు దూత అనుకరించి చేసే వెక్కిరింపును మనమంటాం. వెలుగు దూతవలె, అపవాది మోసగిస్తాడు; గర్జించు సింహంవలె క్రూరంగా మ్రింగివేస్తాడు. వెలుగు దూతవలె అపవాది మన యొద్దకు వచ్చినప్పుడు, వాని ప్రసన్నతలో లేఖనాలు చదవడం మనం మరచిపోతాం దేవుడు ఏమి చెప్పుతున్నాడో ఏమి కోరుతున్నాడో కూడ పట్టించుకోము (అపొస్తలుల కార్యములు 17:11; 1 థెస్సలొనీకయులకు 5:21). అలాటి వెలుగు దూతను మానవుడు కల్పించిన మతంలోనికి, దేవునికి అవిధేయులమగుటకు మనం నడిపింపబడగలం.

బయెషా ఈ పెద్ద నిర్ణయంలో తప్పిపోయాడు. మన సంగతి ఏమిటి? దేవుని మార్గానికి సంబంధించిన మన తీర్మానం విషయమై మనమేమి చేస్తాం?

## దేవుని ప్రజలకు సంబంధించి

బయెషా యొక్క మూడవ పెద్ద తీర్మానం దేవుని ప్రజలకు సంబంధించింది. అతడు వారిని ఎలా ట్రీట్ చేస్తాడు? (అతడు వారిని ఎలా చూస్తాడు?) అతడు వారిని ఏకం చేయజూస్తాడా? లేక అతడు యుద్ధాన్ని కొనసాగిస్తాడా? అతడు ఏమి చేశాడో బయెషా పరిపాలన కథ అంతా చదువనక్కర లేదు:

> వారు బ్రదికిన దినములన్నిటను ఆసాకును ఇశ్రాయేలు రాజైన బయెషాకును యుద్ధము జరుగుచుండెను (15:16).

దైవ జనుడు దేవుని ప్రజలను ప్రేమిస్తాడు. అతడు ఉద్దేశపూర్వకంగా సమాధానాన్ని తెంపుకోడు. దానికి భిన్నంగా, సమాధానపరచువాడిగా అతడు కృషి చేస్తూనే ఉంటాడు (మత్తయి 5:9).

దేశాల మధ్యలో బయెషా పగులును నిలుపుకొనడానికే చూచాడు. యథార్థవంతులైన ఇశ్రాయేలీయులు, యెహోవాను ఆరాధించే జనులు యెరూషలేమునకు వెళ్లుతున్నారనే వాస్తవంచేత బయెషా కలతచెందినవాడై, సరిహద్దుల యొద్ద అడ్డగించ ప్రయత్నించాడు. అతడు రామా అను పట్టణాన్ని దిట్టపరచాడు (15:17), అది యెరూషలేముకు కేవలం నాలుగు మైళ్ల దూరంలోనే ఉంటుంది. యెరూషలేమునకు వచ్చు ఉత్తర దక్షిణ రవాణాను అదుపు చేశాడు. బయెషా బలీయమైన సైనిక నాయకుడు. బలీయమైన తన హస్తముచేత, ఆసా యొక్క జోక్యం లేకుండగనే అతడు యెరూషలేము సమీపానికి రాగలిగాడు. యూదా రాజైన ఆసా అతని త్రోవనుండి తొలిగించలేకపోయాడు. ఎందుకంటె సహాయం కొరకు అతడు దేవుని అడుగలేదు. చివరికి, దేవుని చిత్తానికి విరుద్ధంగా, దమస్కుకు రాజైన బెన్హదదు I అను సిరియా రాజును అతడు ఆశ్రయించాడు. తనతో కూడ యుద్ధానికి ఆసా బెన్హదదు Iను రప్పించుకొనడానికి బంగారమును వెండిని అతనికి కానుకలుగా యిచ్చాడు. అతని రాకవలన ఆసాకు ఉపశమనమును ఊరటయు కలిగాయి. సిరియా రాజు కొన్ని పట్టణాలను పట్టుకున్నాడు.

బెన్హదదు I యొక్క సైనిక విజయాలు బయెషాను రామాను విడిచిపోయేలా చేసింది. రామాను స్వాధీనపరచుకొనడానికి ఆపై బయెషా ప్రయత్నం చేసినట్టుగాని, యెరూషలేముకు వెళ్లేవారిని ఆటంకపరచడం గాని కన్పించదు. ఎక్కువ బలవంతుడైన శత్రువునిబట్టి అతడు ఈ తీర్మాణానికి వచ్చాడనేది నిస్సందేహం. దేవుని ప్రజల పట్ల తన హృదయం మార్పు చేసికొన్నందుకు అలా జరుగలేదు.

దక్షిణ దేశంతో బయెషా సమాధానంగా ఉండ ప్రయత్నించినట్లు లేఖనాలు ఏ సూచనలను యివ్వడం లేదు. అతడు మనిషి యొక్క మతానికి బద్ధుడయ్యాడు. దానిపట్ల అతని వైరాగ్యం విభిన్నాలు, దేవుని ప్రజల మధ్య ఐక్యత లేకపోవడం అనేవి సంభవించాయి.

## ముగింపు

దేవుని పిల్లలను తృణీకరించే ఎవడును యథార్థత గల దేవుని బిడ్డ కాలేడు. జీవితంలోని అతి పెద్ద నిర్ణయాలు – దేవుని మతాన్ని కోరుకొనడం, దేవుని కుటుంబాన్ని కోరుకొనడమైయుంటుంది. కావాలని వీటిని కోరుకున్నప్పుడు సహజంగానే తక్కిన నిర్ణయాలను అవి నడిపిస్తాయి. "ఆదివారాన నీవు ఏమి చేస్తావ్?" ఈ చిన్న తీర్మానాలు దేవుని మతం (భక్తి) దేవుని కుటుంబం అనేవాటి మీద చేసే పెద్ద తీర్మానాల్లోనుండి వెలువడతాయి.

నా క్లాసుల్లో భక్తిగల విద్యార్థులుగా ఉంటారు. వారు ఎక్కడికి వెళ్లినా దేవుని సేవిస్తారనే భావం నేను కలిగియున్నాను. వారు పట్టభద్రులైన తరువాత వెళ్లి నివసించిన ప్రాంతాల్లో నేను వెళ్లి ప్రసంగించాను. వారు ఆరాధన కార్యక్రమాల్లో కన్పించనప్పుడు నేను వారి విషయమై విచారించాను. వారు సంఘ కూడికకు హాజరు కావడం లేదన్న సమాచారాన్ని పొందాను. ఆలాటి సందేశం నన్ను యెల్లవేళల నిరాశపరచుతుంది. అది ఏ సువార్తికునికైనా అలాగే ఉంటుంది. ఒకడు ఒంటరియైన క్రైస్తవుడై ఉండనేరడు. దేవుని సంఘము విశ్వాసుల సమాజమైయుంటుంది. కలిసి ఆరాధించే, ఒకరినొకరు ప్రేమించుకునే, ఒకరి సుఖ దుఃఖములు, భారాలు పంచుకునే జనులతో అది చేయబడి ఉంది.

ఒకడు క్రైస్తవుడైన తరువాత తీసికొనవలసిన పెద్ద నిర్ణయమేమంటే, అనుదినము దేవుని ప్రజలలో ఒకడిగా జీవించడం అనేది. కొందరు రెండవ తీర్మానాన్ని లేక నిర్ణయాన్ని మేలుగా (మంచిగా) తీసికొంటారు, కొందరు దాన్ని అల్పంగా తీసికొంటారు; బయెషా అయితే ఆ నిర్ణయాన్ని చేయనేలేదు. క్రీస్తు కొరకు జీవించగోరినవారు, తమ జీవిత మంతటిలో ఆ కోర్కె మేరకు జీవించ ప్రభావితం చేయబడతారు. ఆలాటి మంచి నిర్ణయం తీసికొనడంలో తప్పిపోయినవారు పతనం లేక ఓటమితో హాని పొందుతారు లేక తప్పిపోతారు.

బయెషా ఇశ్రాయేలీయులపై ఇరవైనాలుగు సంవత్సరాలు రాజుగా వ్యవహరించాడు. "బయెషా ఎవడు?" అని బైబిలు విద్యార్థులను నీవు అడిగినప్పుడు, "అతడు ఇశ్రాయేలు రాజులలో ఒకడు" అని మాత్రమే ఎక్కువ మంది జవాబు చెప్పగలరు. వారికి అంతవరకు మాత్రమే తెలిసియుండవచ్చు. ఎందుకంటె అతడు చేసిన విశేషమైన కార్యాలను గూర్చి

జ్ఞాపకమున్నందున కాదు, ఇశ్రాయేలు రాజుల పేర్లు వారు కంఠత చేయవలసి యున్నందుననే అతడు జ్ఞాపకముండియుండవచ్చు. అవును, అతనికి తన అవకాశ ముండింది. అతడు దాన్ని జారవిడుచుకున్నాడు ఎందుకంటే అతడు తన జీవితంలోని పెద్ద తీర్మానాలను అలక్ష్యం చేశాడు.

బయెషా ఎలా చనిపోయాడో మనకు చెప్పబడలేదు. "బయెషా తన పితరులతో కూడ నిద్రించి తిర్సాలో సమాధి చేయబడెను" (16:6). అతని జీవితం గుర్తింపు లేనిది, అతని మరణంలో మనకు ఏ ఆసక్తి లేదు. అతడు ఎలా జీవించాడో అలాగే చచ్చాడు – దేవుని చిత్తానికి వెలుపట జీవించి చనిపోయాడు. దేవుని వాక్యము, దేవుని విధానము, దేవుని ప్రజలకు సంబంధించిన పెద్ద తీర్మానాలను జ్ఞానయుక్తంగా చేసికొనడంలో నిజ జీవిత సత్యాన్ని అతడు పోగొట్టుకున్నట్టు సమస్త రుజువు సూచిస్తుంది. ఈ తీర్మానాలు జ్ఞానయుక్తంగా చేయనప్పుడు, జీవితానికి స్థిరమైన పునాది ఏదీ ఉండదు. పునాది లేని జీవితం త్వరలోనో లేక మెల్లగానో కూలిపోతుంది.

**నేర్చుకొనవలసిన పాఠం:**
**సరియైన పునాది మీద**
**జీవితమనే గృహము**
**నిర్మింపబడవలసి ఉంటుంది.**